గ్రామ పంచాయతీ వనరుల వేలం పాట

యాడికి, మార్చి 30 (అనంత ప్రభ)

యాడికి గ్రామ పంచాయతీకి ఆదాయ వనరుల కోసము సోమవారం నిర్వహించిన దినసరి మార్కెట్, బస్టాండు మరియు జంతువదశాలకు సంబంధించిన వాటికి పంచాయతీ అధికారులు వేలం పాటలు నిర్వహించారు. దినసరి మార్కెట్‌కు జరిగిన వేలము పోటీలో పి.శివకోటి రూ 4,00,183 లకు పాట దక్కించుకున్నారు. బస్టాండు వేలంలో రాజశేఖర్ రూ 3,68,053 కు, జంతువదశాల పాటను ఎం నాగేంద్ర రూ.58,860 దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో శశికళ, యాడికి పంచాయతీ సర్పంచ్ పండు అనురాధ, యాడికి పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

రాయలచెరువు పీహెచ్‌సీ ల్యాబ్ పరిశీలన

యాడికి, మార్చి 30 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా నియంత్రణ చర్యలను వేగవంతం చేసేందుకు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజన్ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు శనివారం పీహెచ్‌సీ ల్యాబ్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వ్యాధి నివారణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఏఎన్ఎంలకు వెక్టర్ కంట్రోల్ ఐజిన్‌ను సోమవారం నాటికి పంపిణీ చేసి, గురువారం లోపు క్లోజ్ చేయమని డాక్టర్ దేవరాజన్‌కి తెలిపారు. గ్రామాల్లో నీటి నిల్వల తొలగింపు, అవగాహన కార్యక్రమాలు, ఇంటింటా పర్యవేక్షణ మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం గ్రామాల్లో డ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఖచ్చితంగా అమలు చేసి, దోమలను పూర్తిగా అరికట్టాలని శ్రీనివాసులు పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా మలేరియా వ్యాప్తికి కారణం కావొచ్చని, కాబట్టి సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ రామచంద్ర నాయక్, పీహెచ్ఎన్ గంగాదేవి, ఫార్మసిస్ట్ అనూష, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

రేపు యాడికి మండల సాధారణ సర్వసభ్య సమావేశం

యాడికి, మార్చి 30 (అనంత ప్రభ)

యాడికి మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఏప్రిల్ 1వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వీరరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, భవిష్యత్ ప్రణాళికలు వంటి అంశాలపై శాఖలవారీగా అధికారులు వివరాలు అందజేసా-రని చెప్పారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని ఎంపీడీవో సూచించారు

యాడికిలో మట్టలాదివారపు వేడుకలు

యాడికి, మార్చి 30 (అనంత ప్రభ)

క్రైస్తవ సమాజం అత్యంత ముఖ్యంగా భావించే మట్టల ఆదివారం వేడుకలు యాడికి మండలంలో క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. హోసన్నా రాజకుమారుడికి జయం అంటూ క్రైస్తవ సోదరులు నినాదాలు చేస్తూ చర్చిల పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపేశారు. మండల కేంద్రంలోని సి.ఎస్.ఐ. చర్చి, అగాపే చర్చి, తదితర చర్చిలలో ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు మట్టల ఆదివారం ప్రాధాన్యాన్ని భక్తులకు వివరిస్తూ యేసు క్రీస్తు యెరూషలేములో ప్రవేశించిన సందర్భాన్ని స్మరించుకోవడమే ఈ పండుగ ఉద్దేశమని తెలిపారు. క్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, సత్య మార్గాల్లో ప్రతి మానవుడు నడవాలని సందేశమిచ్చారు. తరువాత భక్తులు మట్టలు పట్టుకొని చర్చిల చుట్టూ ప్రదర్శనగా తిరుగుతూ ప్రార్థనలు చేశారు. చర్చిలను తెల్లని పూలతో, రంగుల హారాలతో ప్రత్యేకంగా అలంకరించగా, చిన్నారుల గీతాలాపన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

విబిజీ రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

యాడికి, మార్చి 30 (అనంత ప్రభ)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకాన్ని బలహీనపరిచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబిజీ రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, ఉపాధి హమీ పథకంలో యంత్రాలు, కాంట్రాక్టర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి అవినీతిని అరికట్టాలని పెద్దవడుగూరు మండల సిపిఐ కార్యదర్శి వి. వెంకటరాముడు యాదవ్ డిమాండ్ చేశారు. పెద్దవడుగూరు మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన నిర్వహించి, అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు వై. సూర్యనారాయణ రెడ్డి, వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో 90 శాతము నిధులు ఇస్తే, కొత్త చట్టంలో 60 శాతముకు తగ్గించిందని, అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రంపై భారీ భారం పడుతోందని విమర్శించారు. ఉపాధి హమీ పథకాన్ని క్రమంగా నీరుగార్చడం పేదలపై దాడి చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణ, రంగస్వామి, రంగనాయకులు, అల్లాబఖాష్, హుస్సేన్ పీరా, ఓం నారాయణ, కిరణ్, నాగేంద్ర, డి. రామాంజనేయులు, చారుగుండ్ల వెంకటరాముడు, పరమేశు, సుంకన్న, రంగడు, సంజన తదితరులు పాల్గొన్నారు

యాడికిలో ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యాడికి, మార్చి 30 (అనంత ప్రభ)

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని యాడికి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన తక్కువకాలంలోనే ప్రజల విశ్వాసాన్ని సంపాదించి అధికారంలోకి వచ్చి రెండు రూ-పాయలకే కిలో బియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. అటు ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు నడిపిస్తున్నారని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది, విశ్వనాథ్, తిరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, నరసింహ చౌదరి, వెలిగండ్ల ఆదినారాయణ, రూపునేని రాజశేఖర్, కోడూరు నీలకంఠారెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పేదల సొంతింటి కల సాకారం... కూటమి ప్రభుత్వ మరో ముందడుగు

ఆదోని, మార్చి 30 (అనంత ప్రభ)

ఆదోని మండలం నారాయణపురం గ్రామంలో ఈరోజు పిఎంఏవై హౌసింగ్ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొని లబ్ధిదారులకు కొత్త గృహాలను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం కేవలం 20 నెలల్లోనే ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి పేదల చేతికి తాళాలు అందించడం సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలనా దూరదృష్టి, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. పేద కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే ఈ గృహాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీవో, హౌసింగ్ డీఈతో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఒమ్మి సలీం, జనసేన టౌన్ ప్రెసిడెంట్ రేణు వర్మ, మండల నాయకుడు పులిరాజా, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బోయ జనార్ధన్

కూడేరు, మార్చి 30 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని అంతర్గంగా గ్రామానికి చెందిన బోయ సత్యనారాయణ భార్య సువర్ణమ్మ కుమారుడు బోయ జనార్ధన్ శనివారం రోజున ఉదయం 5 గంటలకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి మొలకలచెరువు నుండి కర్ణాటకలోని బాగల్ కోటుకు ఏపీ 39 యు హెచ్ 8854 నంబర్ గల బొలెరో వాహనం దోసకాయల లోడుతో వెళుతున్న వాహనం కర్ణాటకలోని ఆమెన్ గాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఆ బొలెరో వాహనంలో ఉన్న అంతరగంగా గ్రామానికి చెందిన బోయ జనార్ధన్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కర్ణాటక పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని కూడేరు పోలీస్ స్టేషన్ సమాచారాన్ని అందించడంతో కూడేరు పోలీసులు బోయ జనార్ధన్ తల్లిదండ్రులకు సమాచారాన్ని ఇవ్వడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. మృతుడి జనార్ధన్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. బోయ జనార్ధన్ కుటుంబాన్ని ఆదుకోవాలని జనార్ధన్ తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరారు

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కించిన ఎండోమెంట్ అధికారులు

ఆత్మకూరు, మార్చి 30 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా , ఆత్మకూరు మండలం , పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం రోజున అనగా 30-03-2026 వ తేదీ ఉదయం 09-00 గంటలకు ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణ లో ఆలయ చైర్మెన్ మరియు పాలక మండలి సమక్షంలో దేవస్థానము లో హుండీ లెక్కింపు నిర్వహించగా మూడు మాసములకు గాను రూ.13,83,692-00 /- అక్షరాలా - పదమూడు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల తొంభై రెండు రూపాయలు/- ఆదాయము వచ్చింది . ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది , భ్రమరాంబ సేవా సమితి సభ్యులు , ఆత్మకూరు పోలీస్ సిబ్బంది, ఆత్మకూరు స్టేట్ బ్యాంకు సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ తెలిపింది

పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు

ఇంటి స్థలాలు ఇవ్వాలి ప్రభుత్వమే పక్కా గృహాలు ఉచితంగా కట్టించాలి

శింగనమల, మార్చి 30 (అనంత ప్రభ)

సింగనమల మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబుల పతి అధ్యక్షతన నిరసన

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్ పాల్గొని మాట్లాడుతూ,

గ్రామీణ పేదలు పట్టణ పేదలు చాలామంది కనీసం ఉండడానికి కూడా ఇంటి జాగా పక్కా ఇల్లు లేక చాలామంది బాడుగ ఇండ్లలో ఇరుకు గదుల లో అష్ట కష్టాలతో జీవనం కొనసాగిస్తున్నారు అందుకోసం పేదలకు కూట మీ ప్రభుత్వం చెప్పిన విధంగా ఇంటి స్థలాలు పక్కా గృహాలు ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలి మరియు

గ్రామీణ శ్రమ జీవుల జీవనముకు ఎంతో ఉపయోగపడే మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హమీగ్యారంటీ పథకాన్ని నీరుగార్చాలని ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారాలు వేసి విధంగా ఈ పథకాన్ని రూపొందించడం జరిగినది దీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం ఎందుకనగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే ఈ కొత్త పథకంలో 60 శాతం మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 40% నిధులు వెచ్చించాలని ఈ చట్టం రూపకల్పన చేయడమైనది దానివల్ల ఉపాధి పథకం అనేది పేదలకు కేంద్ర విధానాల వల్ల భారీ నష్టం కలుగుతుంది గతంలో కూలీలకు గడార్లు, గంపలు, పారలు, తార్పాలిన్లు మెడికల్ కిట్లు, అందించేవారు ఈ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవన్నీ అటకెక్కినాయి ఈ ప్రభుత్వముఈ పథకాన్ని తీసేయాలని కంకణం కట్టుకొని ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించుకుంటూ పేదలనోట్లోమట్టికోడుతూ వస్తున్నది దీని వలన పేదల పైన క్రూరదాడి చేయడమే మోడీ ప్రభుత్వఎజెండా ఇప్పటికైనా కనువిప్పు కలిగి గతంలో వచ్చే నిధులు శాతాన్ని తగ్గించకుండా యధావిదంగా కొనసాగించాలి 200 రోజులు పని దినాలను పెంచాలి, కూలి 700 రూపాయలు ఇవ్వాలి, పని ప్రదేశాల్లో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి పది లక్షల ఎక్స్ గ్రేషియాఇవ్వాలని చేనేత కార్మికులకు కూటమీ ప్రభుత్వం ఇసా-మన్న సంవత్సరానికి 36,000 చేనేత నేస్తం తక్షణమే ఇవ్వాలి మరియు రైతులు పంటలు గిట్టుబాటు లేక రైతన్నలు తీవ్ర నష్టాలు అప్పుల పాలవుతున్నారు తక్షణమే రైతులకు మద్దతు ధరలు ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చికెన్ బాష, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, మరియు రామ సుబ్బారెడ్డి, రూపులా నాయక్, జయరాం నాయక్, రామాంజనేయులు, చెన్నప్ప, అజయ్ ,బాల్ రెడ్డి, కృష్ణ, వెంకటేష్ నాయక్, వెంకటేష్, హనుమప్ప, ఆదెన్న, తదితరులు పాల్గొన్నారు.